


**Kiranprabha Garu..**
mee netrutvam lo koumudi patrika chala baga vastondi. oka web patrika eedadi patu nirvahinchatam mee seershika lage.. asaamanyam. okati rendu chotla tappa pramaanikata vishayam lo raaji padakunda vyasalu, kathalu, navalalu, kavitalu empika cheyatam nissandehanga abhinandaneeyam. ee sphoortini ilage konasaginchalani korukuntunnanu. sadharana telugu patrikalaku deetuga koumudi patrikaku pathakulu eerpadalani asistunnanu.
ayite oo chinna mata.. dont think otherwise. rashtramlo evaru oppukunna, oppukokapoyina prantala madhya eteevali kalamlo vibhedalu periginamata nishthura satyam. ee paristhitilo narayana anna tappugane kanipistundi. andhraprdeshnu.. andhra rashtram gano, andhra desham gano sambodhinchatam kondariki asmtrupti kaliginchavachchu. ee vidhanga sambodhinchina vaariki veere uddesham eemi lekapovachu.. kani.. kondariki matram kavaalane sambodhistunnatlu gano.. prastavistunnatlugano anpinchatam sahajam. ituvanti vatini parihariste baguntundemo.. oka professional journalistga neenu pariseelistunna vishayalanu mee mundunchanu. anyadha bhavinchakandi.
dhanyavaadalato...
mee

**Kovela Santosh Kumar**
**Senior Sub Editor**
**Zee news**
**Hyderabad**

**Dear sir/madam**

I wish your magazine all the success in **2008** and in the years to come.
I thank you very much for reviewing my book **"Tyaagaraaja keertanaamritam"** in your esteemed magazine's January issue.

I could glance a few articles of your magazine and I am very much impressed for your balanced approach in selecting the articles etc. Now I shall make it a point to go through the different articles in detail, whenever time permits.

I appreciate your zeal in rendering a great service to our mother tongue by way of your magazine.

I shall be too glad to help you in any manner.

I wish you all the best once again.

With warm regards,

**Satya Rama Prasad Kalluri**

I have been reading the KOUMUDI for the last 5 months. I am APPARUSU RAMAKANTH RAO (Panel writer for Antharyami in EENAADU). I am contemporary to Singa Raju Lingamurthy, Havis and Madhuranthakam. In those day I was known as aarke(my pen name).Stories written by me were published in Andhra Pathrika and Andhra Prabha.Those two great magazines are no more being published now. I am retired from Govt.service and now writing for EENADU and AIR. I AM AT 61, fag end of life. Please find here under my Telugu Bhava Veechika on "KOUMUDI".

కౌముది పరచిన వెండి తిన్నెలపై కూర్చుని

సాహితీ తెమ్మెరలు తెస్తున్న

సౌరభాలను  ఆస్వాదిస్తున్నా ..

తావిలేని పూల అందాలే ఆనందమని సరిపెట్టుకుని

వాటిలోనే విరుల సిరులను వెతుక్కున్నాను..

ఫ్లోరసెంట్ వెలుగులే జిలుగులనుకుని

కుహనా రచయితలకు సైతం షెహనాయ్ వాయించాను..

పూల మొక్కలు, పున్నమి వెలుగులు, పైరగాలులూ ఉంటాయని

ఏనాడో మరిచాను ..

కానీ 'కౌముది' తెచ్చిన వెలుగులు

నా జీవన సంధ్యలో తిమిరాన్ని తొలగించి

మరచిన అనుభూతులను తరచి చూపించింది ..

చిన్నా! నా మనసులోకి మరువపు పరిమళాలు పంపి

మైమరపింపచేస్తున్నావు..

ఏమిచ్చి ఆనందాన్ని వ్యక్తం చేయనూ!?

నాలోని ఆహ్లాదాన్ని కవితగా మార్చి పంపుతున్నాను - అందుకో..!

**-Apparusu Ramakantha Rao(Hyderabad)**

కౌముది జన్మదిన సంచిక అద్భుతంగా రూపుదిద్దుకుంది. ఏడాది పాపాయిలా బుడి బుడి నడకలతో కాక పదహారేళ్ళ అమ్మాయిలా చెంగు చెంగున దూకుతూ తన చురుకుదనంతో మమ్మల్ని కట్టిపడేసింది. బాప్ రే..! ఎంత ధైర్యమండీ మీకు..!? నాలుగు సీరియల్స్. వెబ్ మాగ్జైన్స్‌లో నిజంగా సంచలనాలు సృష్టిస్తున్న కౌముదికి మా హృదయపూర్వక జేజేలు మరోసారి..!

*గొల్లపల్లి లీలారాణి*

*వాంకూవర్, కెనడా*

ప్రథమ జన్మదిన సంచిక నిజంగానే ప్రత్యేకంగా ఉంది. మరో సాహితీ దిగ్గజం శ్రీ మల్లాదిగారి సీరియల్‌తో మాకు మరో కొత్త లోకాన్ని చూపించిన కౌముది గురించి నాకు తెలిసిన వాళ్ళందరికీ చెబుతున్నాను. ఎప్పుడో విన్నానే కానీ చదవలేక పోయిన 'రేపటి కొడుకు' సీరియల్ మాకో అపురూపమైన కానుక! థ్యాంక్స్..

*కృత్తివెన్ను రాంబాబు*
*హైదరాబాదు*

మల్లాదిగారి సీరియల్‌తో వచ్చిన కౌముది మళ్ళీ 30 ఏండ్ల క్రిందటి ఆంధ్రప్రభని గుర్తుకు తెచ్చింది. ఆయన వ్రాసిన 'అద్దెకిచ్చిన హృదయాలతో ' మా హృదయాలని దోచుకున్న మల్లాది గారి రచనా శైలి అంటే మాకెంతో ఇష్టం. మళ్ళీ ఇంటర్నెట్ ద్వారా పాతస్మృతుల్ని వెలికి తీస్తున్న మిమ్మల్ని ఎంత అభినందించినా ఇంకొంత మిగిలిపోతుంది.

*ఐ. రమా దేవి*
*వాషింగ్టన్ డి.సి*

మల్లాది వెంకట కృష్ణమూర్తి, యద్దనపూడి సులోచనారాణి, గొల్లపూడి మారుతీరావు, వసుంధర.. ఆధునిక కాల్పనిక సాహిత్యరంగలో హూ ఈజ్ హు ల్లో ముందు వరుసలో నిలిచే ఈ పేర్లన్నింటినీ ఒక చోటికి చేర్చిన కౌముది నిజంగా అసాధ్యురాలే..! హేట్సాఫ్..

*రావూరి బ్రహ్మ కుమార్*
*కువైట్*

'రేపటికొడుకు' సాఫీగా, హాయిగా మొదలైంది..అన్ని పాత్రల్నీ మా ముందుకి తెచ్చారు రచయిత.. వచ్చే నెలల్లో ఏమి సస్పెన్స్ సృష్టిస్తారోనని ఆతృతగా ఎదురు చూస్తున్నాం.

*బిక్కవోలు సుబ్బలక్ష్మి*
*విజయవాడ*

'వస్తాను నేస్తం..' ఎత్తుగడే కొత్తగా ఉంది. ఒక మంచి సినిమా చూస్తున్నట్లు కదులుతున్నాయి సీన్లన్నీ. మొత్తానికి కొత్త సంవత్సరం మొదట్లోనే పసందైన సాహితీ విందు భోజనాన్ని అందించిన మీ ఆతిథ్యానికి కృతజ్ఞతలు

*జంపని కిరణ్‌కుమార్*
*లాంగ్ బీచ్ , కాలిఫోర్నియా*

'ఊసు లాడే ఒక జాబిలట..!' పేరు ఎంత కవితాత్మకంగా ఉందో సీరియల్‌కి రాసిన ముందుమాట కూడా దానికి సరిపోయినట్లే ఉంది. రచనా విధానం కూడా బావుంది. కేవలం ఉత్తరాలతో కథ నడపడం కత్తి మీద సామే..రచయిత్రి ఈ ప్రయత్నంలో విజయం సాధించాలని ఆశిస్తున్నాను..

*నండూరి కోమలాదేవి*

*గుంటూరు*

'వస్తాను నేస్తం..' 'ఊసులాడే జాబిలట..' రెండు సీరియల్సూ ఎప్పుడో దాటి వచ్చిన కాలేజీ రోజుల్ని గుర్తు తెస్తున్నాయి. ఇలా మమ్మల్ని మేము ఐడెంటిఫై చేసుకునే రచనలని అందించడమే కౌముది విజయానికి కారణమని నమ్ముతున్నాను.. కీప్ గోయింగ్..!

*ఎస్.వి. రమేష్ బాబు*

*జెర్మనీ*

'మలుపు' కథ లో పాయింట్ బావుంది కానీ రచనా శైలి మరీ ఏదో చిన్నపిల్లల కథలా ఉంది. రచయితలో ఇంకా మెచూరిటీ కావాలనిపించింది.

*రామభద్రయ్య ఆర్.వి.ఆర్*

*సింగపూర్*

కొత్త సంచికలో మొదలు పెట్టిన శీర్షికలూ, కొత్త విభాగాలు మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇలానే నిత్య నూతనంగా కొనసాగించండి మా కౌముదిని..

*మంగళగిరి కుసుమ కుమారి*

*మినియాపోలిస్*

మీరు 'వచ్చే సంచికలో' అని డిసెంబర్ సంచికలో ప్రకటన ఇస్తూ సినీ కౌముది అని ప్రకటించగానే, పుట్టకొక్కుల్లా పుట్టుకొస్తున్న సినీ వెబ్‌సైట్స్ మధ్య మీరేమి వ్రాస్తారా, ఇంకా వ్రాయడానికి ఏమి మిగిలుందా అని అనుకున్నాం. మా అంచనాలకి విరుద్ధంగా ఆ విభాగంలో కూడా వైవిధ్యభరితమైన అంశాలని అందించిన మీ ఎడిటోరియల్ ప్రతిభకి మా జోహార్లు.. హాని కలిగించని కాలక్షేపాన్ని అందించే సినీ ఐటమ్స్‌ని సమకూర్చడంలో మీరు పూర్తి విజయం సాధించారు. కుడోస్..!

*రాంబాబు, రవి కిరణ్, సురేష్*

*ఖైరతాబాద్, హైదరాబాద్*

'అ' సామాన్యులు నిజంగానే 'అ'సామాన్యంగానే సాగుతోంది. రమేష్ బాబు గారు కృషి అభినందనీయం. జనవరి చతురలో కథ వెనుక కథ ఒక వ్యాసం వచ్చింది రమేష్ బాబు గారి గురించి . మన పత్రికలో 'అ'సామాన్యులు వ్రాస్తున్న రమేష్ బాబు గారూ, అందులో వ్రాయబడిన రమేష్ బాబు గారు ఒకరే అనుకుంటున్నాను.. కరెక్టేనా?

*ఎన్.కె.ఎస్. శ్రీనివాసాచార్యులు*

*గుడివాడ*

- మీరు కరెక్టే.. రమేష్ బాబు గారు, మన రమేష్ బాబు గారు ఒక్కరే.- ఎడిటర్

వావ్..చాలా కాలం తరువాత రాజాగారి సినీ గీతాల వ్యాసాల్ని మళ్ళీ చదవడం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. అబ్బా..కౌముది నిండా అన్నీ ఆకర్షణలే..ఏది ముందు చదవాలో తెలీడం లేదు.. నేనైతే రాజా గారి పాటల ఆర్టికిల్స్‌తో మొదలు పెడతాను..

*రమణమూర్తి పెద్దాడ*

*చికాగో*

మా ఇంటిల్లపాదీ శ్రీ గరికిపాటి నరసింహా రావుగారి అభిమానులము. ఇటీవలే మొదలైన వారి టి.వి. ప్రసంగాలకి మేము గొప్ప ఫాన్స్‌మి. వారి అమ్మగారి గురించిన 'మాతృదేవోభవ' మాకు కళ్ళల్లో నీరు తెప్పించింది. రోజూ టీ.వి. లో చూసే ఆ మహా పండితుడి అమ్మగారి గురించి మీ పత్రికలో చదవడం చాలా థ్రిల్లింగ్‌గా ఫీలయ్యాము.. మీకు మా ధన్యవాదాలు

*చెన్నూరి లక్ష్మీ ప్రసన్న*

*రాజమండ్రి*

సరికొత్త ఫార్మాట్ లో వచ్చిన హాస్యవల్లరి బావుంది. సీరియస్ ఆర్టికల్స్, మధ్య చక్కటి రిలీఫ్.. ఆరోగ్యవంతమైన కామెడీ బిట్స్.. గుడ్ జాబ్..

*ఝాన్సీ లక్ష్మి కె. క్వీన్స్*

*న్యూయార్క్*

'మధువనిలో..' మా మనసుల్లో నిజంగానే మధువులు కురిపించింది. మీరు ఫీచర్ ని అందంగా అలంకరించిన విధానం కూడా అపురూపంగా ఉంది. మా మనసుల్ని సున్నితంగా తాకుతున్నాయి మధురమైన వాక్యాలు.

*పురాణం కాశీ విశ్వనాథ్, వేన్ స్టేట్ యూనివర్సిటీ, డిట్రాయిట్.*